


రంజాన్ వేళలు
ఇఫ్తార్ | 6:34
సోమవారం
సహర్ | 4:53
మంగళవారం

ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం

జగిత్యాల టౌన్, మార్చి 24 : జిల్లా కేంద్రంలోని పావని కంటి ఆసు పత్రిలో ఆదివారం నేత్ర వైద్యుడు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆద్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. జిల్లాలోని 17 మంది నిరుపేదలకు శస్త్ర చికిత్సలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు విజయ్, నాయకులు ఆనంద్ రావు తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్‌లో వీడని పీటముడి

- నిజామాబాద్ టికెట్‌కు కరీంనగర్‌తో లింక్
- తర్జన భర్జనలో ఢిల్లీ పెద్దలు
- ఆశావహుల్లో కొనసాగుతున్న టెన్షన్
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుల ఎదురుచూపులు
- కాంగ్రెస్‌లో నెలకొన్న ప్రతిష్టంభన

జగిత్యాల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల అభ్యర్థిని ప్రక టనలో కాంగ్రెస్ పార్టీలో పీటముడి వీడడం లేదు. నిజామాబాద్ పార్లమెం ట్ స్థానానికి కరీంనగర్ పార్లమెంట్ స్థానం టికెట్‌తో లింక్ ఏర్పడింది. దీం తో కాంగ్రెస్ అధిష్టానం తర్జన భర్జన పడుతోంది. నిజామాబాద్ పార్లమెం ట్ అభ్యర్థిని ప్రకటించడంలో ఆలస్యం చోటుచేసుకుంటోంది. టిక్కెట్‌ను పొందాలని అధిష్టానం వద్ద ఒత్తిడిని పెంచుతున్న ఆశావహులల్లో టెన్షన్ కొనసాగుతోంది. ఎన్నికల తెరపైకి రోజుకో పేరు వస్తోంది. ఏటూ తేల్చలేక హైకమాండ్ పెండింగ్‌లో పెడుతోంది. నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఎంపిక విషయంలో చోటుచేసుకున్న తాత్సారం వల్ల జగిత్యాలలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అనుచరులకు ఎదురుచూపులు తప్పడం లేదు. ఒక వైపు బీజేపీ, బీఆర్‌ఎస్‌లు నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నిక అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూకుడు పెంచుతుంటే మరో వైపు కాంగ్రెస్ అభ్య ర్థి ఎంపిక విషయంలో నెలకొన్న ఉత్కంఠ వీడక పోవడం చర్చనీయాం శంగా మారింది.

● ఇతర స్థానాలతో ముడిపడి...

నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికలో సామాజిక వర్గాలకు ప్రాధాన్యం విషయంలో అధిష్టానం నిర్దిష్టమైన ఆలోచనతో ఉన్నట్లు చెబుతున్నారు. ఇందులో అభ్యర్థి ఎంపికలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో నిజామాబాద్‌కు లింక్ ఏర్పడిందని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని ఓసీ సామాజిక వర్గానికి కేటాయిస్తే నిజామాబాద్ స్థానాన్ని బీసీలకు ఇవ్వాలని అధిష్టానం యోచిస్తుందని అంటున్నారు. నిజామాబాద్, కరీంనగర్ స్థానాలను రెండింటిని ఓసీలకు కేటాయించే విషయంలో అధిష్టానం తర్జనభర్జన పడుతున్న ట్లు తెలుస్తోంది. నిజామాబాద్‌కు సమీపంలో ఉన్న జహీరాబాద్‌ను బీసీల కు కేటాయించడం వల్ల నిజామాబాద్ ఓసీ అభ్యర్థులకు కేటాయించ వచ్చన్న మరోవాదన వినిపిస్తోంది. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థితో పాటే నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని ఎంపిక చేస్తారని పార్టీ వర్గాలు అం టున్నాయి. డీసీసీ, పీసీసీల నుంచి ఏఐసీసీకి వెళ్లిన జాబితాలో మూడు చోట్ల బీసీ నాయకులున్నట్లు ప్రచారం జరుగుతోంది. నిజామాబాద్ విష యంలో బీసీలు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. సామాజిక వర్గాల స మతుల్యత అంశాన్ని అధిష్టానం చర్చలో ముందు పెడుతోందని వినిపి స్తోంది. ఫలింతంగా రాష్ట్ర నాయకత్వం సూచించిన పేర్ల విషయంలో ఏకా భిప్రాయం కుదరని పరిస్థితి చోటుచేసుకుంటుంది. సీటు ఆశిస్తున్న వారికి నచ్చజెప్పే విషయమై ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే కేంద్ర ఎన్నికల కమిటీ రూపొందించిన జాబితాపై పార్టీ పెద్దలు రెండు పర్యాయాలు సమీ క్షించారు. సామాజిక సమీకరణలు, విజయావకాశాల నివేదికలను పరిగణ లోకి తీసుకొని చర్చించినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నిర్దే శించుకున్న ప్రమాణాలు, ప్రాదాన్యాలు సరిపోలేని కారణంగానే అభ్యర్థి ఎంపిక విషయంలో ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. ఆయా సామాజిక వర్గాల ఓటు బ్యాంకు పార్టీ వైపు నిలిచేలా నిర్ణయం తీసుకోవడానికి అధి ష్టానం ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల ఢిల్లీలో అధిష్టానం నిర్వహించిన బేటీలో నిజామాబాద్ సీటు విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదని, మరో కాంగ్రెస్ అధిష్టానం బేటిలో స్పష్టత వచ్చే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు అంటున్నాయి.

పెరుగుతున్న ఆశావహులు..

నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్‌ను దక్కించుకోవడానికి పలు వురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధానంగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీ వన్‌రెడ్డి పేరు చర్చల్లోకి వస్తోంది. నిజామాబాద్‌కు చెందిన ఎమ్మెల్సీ, పీసీ సీ వర్కింగ్ ప్రసిడెంట్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ పేరును సైతం పరి శీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ మాత్రం నిజా మాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా జీవన్‌రెడ్డి పేరును ప్రతిపాదించినట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి. నిజామాబాద్ జిల్లా మాజీ విప్ ఈరవత్రి అనిల్, డాక్టర్ కవితారెడ్డి, సినీ నిర్మాత దిల్ రాజ్ సోదరుడు నర్సింహారెడ్డి, ఆరేంజ్ ట్రావెల్స్ అధినేత సునిల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డిల అభ్యర్థి త్వాలను సైతం పరిశీలించినట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా ఎమ్మె ల్సీ జీవన్‌రెడ్డి వైపు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

బీసీలకు అవకాశం ఇచ్చిన బీఆర్‌ఎస్, బీజేపీలు...

నిజామాబాద్ లోక్ సభ స్థానం నుంచి బీసీ నేతలకు బీజేపీ, బీఆర్‌ఎస్ లు అవకాశం కల్పించారు. బీఆర్‌ఎస్ నుంచి బీసీ సామాజిక వర్గానికి చెం దిన సీనియర్ నాయకుడు బాజిరెడ్డి గోవర్దన్‌ను పోటీకి ఎంపిక చేసింది. బీజేపీ నుంచి బీసీ సామాజిక వర్గానికి చెందిన సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను ఆ పార్టీ బరిలోకి దింపింది. వీరిరువురు ఇప్పటికే ప్రచారాన్ని సైతం ప్రారంభించారు. బీజేపీ జగిత్యాలలో ఇటీవల ప్రధానీ మోదీచే భారీ ప్రచార బహిరంగ సభను నిర్వహించింది. బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గో వర్ధన్ రెడ్డి ఇటీవల రెండు పర్యాయాలు జగిత్యాల జిల్లాలో పర్యటించి ప్ర చారం నిర్వహించారు. గత శాసన సభ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక్క సీటును కాంగ్రెస్ బీసీలకు కేటాయించకపోవడంతో సంబంధిత సామాజిక వర్గానికి చెందిన నాయకుల్లో అసంతృప్తి నెలకొందని అంటున్నారు. దీంతో ప్రస్తుతం జరు గుతున్న లోక్ సభ ఎన్నికల్లో బీసీలకు నిజామాబాద్ కేటాయించాలన్న వాదనను తెరపైకి తెస్తున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పలు సర్వేలను నిర్వహిస్తుందని సమాచారం. అభ్యర్థి ఎంపికలో సర్వే నివేధికలను సైతం పరిగణలోకి తీసుకునే వీలుందన్న అభిప్రాయా లు వినిపిస్తున్నాయి. ఏదీ ఏమైనా కాంగ్రెస్‌లో అభ్యర్థి ఎంపిక విషయంలో చోటుచేసుకుంటున్న పీటముడి వీడితేనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



శేషప్ప కళావేదికపై కూచిపూడి నృత్య ప్రదర్శన

ధర్మపురి, మార్చి 24: ధర్మపురి క్షేత్రంలోని శేషప్ప కళావేదికపై కరీంనగర్‌కు చెందిన మాధవి డ్యాన్స్ అకాడమీచే నిర్వహించబడిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆదివారం రాత్రి భక్తులను ఆకట్టుకుంది. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హనుమకొండ హంపి నాట్య కళానిలయంకు చెందిన పెండ్యాల జయశ్రీ నృత్య ప్రదర్శన, హైదరాబాద్ కూచిపూడి నృత్య కళాబృందంచే నిర్వహించబడిన నృత్య ప్రదర్శన భక్తులను అలరించింది. కరీంనగర్ హరిభట్ల సతీష్ బృందంచే భక్తి సంగీత విభావరి, ముదపాక బాలసుందరం భాగవతార్‌చే హరికథ కాలక్షేపం రాత్రి వరకు కొనసాగింది. కళాకారులకు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ శాలువా కప్పి సన్మానించారు.

శ్రీ లక్ష్మి నర్సింహస్వామికి అడ్లూరి పూజలు



అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు స్వామి వారి చిత్ర పటాన్ని అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

వెల్గటూర్, మార్చి 24: కిషన్‌రావుపేట శ్రీ నాగపల్లి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లక్ష్మీనర్సింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శైలేంధర్‌రెడ్డి, పొనుగోటి రామ్మోహన్‌రావు, మేరుగు మురళి, రాజేంధర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

జగిత్యాల క్లబ్ కార్యదర్శిగా అశోక్




జగిత్యాల టౌన్, మార్చి 24 : జగిత్యాల క్లబ్ కార్యదర్శిగా జిల్లా కేంద్రానికి చెందిన పుప్పాల అశోక్ కుమార్ ఆదివారం ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో ఆదివారం క్లబ్ ఆవరణలో ఎన్నికలు హోరా హోరిగా జరిగాయి. నలుగురు పోటీ పడగా అశోక్‌కుమార్ విజయం సాధించాడు. జాయింట్ సెక్రటరీగా కచ్చు హరీష్, ట్రెజరర్‌గా ఎలగొండ రాధా కిషన్, స్పోర్ట్స్ సెక్రటరీగా బోయిన్‌పెల్లి ప్రసాద్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంసీ సభ్యులుగా మరో ఎనిమిది మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా సెక్రటరీగా ఎన్నికైన అశోక్ కుమార్‌ను క్లబ్ సభ్యులు అభినందించారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

భీమారం, మార్చి 24: మండలంలోని గోవిందారం గ్రామంలో ఆదివారం వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు అర్చకులు ఆది శ్రీనివాస్‌కు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ నిర్వాహకులు స్వామివారి చిత్రపటాలను అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వొద్దినేని హరిచరణ్ రావు, గోవిందారం ఎంపీటీసీ నెల్లుట్ల పూర్ణిమప్రభాకర్, పసునూరు తాజా మాజీ సర్పంచ్ లచ్చా నాయక్, దేశాయిపేట మాజీ ఎంపీటీసీ ఇట్టెడి రాజ రెడ్డి, మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, భీమారం మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ తోకల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల శేఖర్, నర్సయ్య, ప్యాట నారాయణ, పుల్లూరు దేవయ్య, లింగయ్య, పరంధాం, వెంకటేష్, గ్రామ వీడీసీ సభ్యులు నరేష్, రాజేష్, సురేష్, అశోక్ రావు, రాజు, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే కాంగ్రెస్‌పార్టీకి అండగా నిలవండి

● ఎంపీగా అవకాశం ఇవ్వండి ● కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తాం
● ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి



కండువాకప్పి ఎంపీటీసీని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాలరూరల్, మార్చి 24 : పనిచేసే కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి రాబోయే ఎన్నికల్లో ఎంపీగా గెలిపించాలని ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి కోరారు. ఆదివారం జగిత్యాల మండలం మోతె గ్రామ ఎంపీటీసీ రొక్కం రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, వార్డుసభ్యులు, కులసంఘాలసభ్యులు కాంగ్రెస్‌పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కండువాకప్పి కాంగ్రెస్‌పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ వందరోజుల పాలనకు ఆకర్షితులై భారీగా ప్రజలు, కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పంచాయతీ సమితి ఎన్నికల నుంచి రాజీకయాలకు అతీతంగా ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. మాస్టర్ పాలనలో మోతె చేర్చాల్సిన అవసరం ఏముందని గత పాలకులను ఎమ్మెల్సీ ప్రశ్నించారు. జగిత్యాల పట్టణానికే పరిమితం చేసేలా గ్రామాలకు సంబంధం లేకుండా మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో సంవత్సరానికి ప్రతి ఇంటికి రూ. 30 వేలు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. ఇళ్లలేని నిరుపేదలకు ఇళ్ల కేటాయిస్తామని పేర్కోన్నారు. ప్రజల ఉత్సాహం పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీగెలుపునకు బాటవేస్తుందని జీవన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రధాన ఉత్పత్తిరంగం వ్యవసాయమని, వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఉత్తర తెలంగాణలో తాగునీరు, సాగునీరుకు అందని పరిస్థితి నుంచి ఎస్సారెస్పీతో సశ్యాశ్యాలమం చేసే స్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. బావులపై ఆధారపడి వ్యవసాయంచేసే రైతులకు భారంకాకూడదని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ ప్రశేశపెట్టారన్నారు. దేశంలో మొదటిసారిగా ఉచిత విద్యుత్ ప్రశేశపెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, రూరల్ ఎంపీపీ మహేష్, రూరల్ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్, ప్యాక్స్ వైస్‌చైర్మన్ సురేందర్, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కేడీసీసీ మాజీ డైరెక్టర్



రామ్మోహన్‌రావుకు కాంగ్రెస్ కండువా కప్పుతున్న విప్ అడ్లూరి

వెల్గటూర్, మార్చి 24: కేడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పొనుగోటి రామ్మోహన్ రావు ఆదివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వెల్గటూర్‌లో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో రామ్మోహన్ రావు కాంగ్రెస్‌లో చేరారు. ఆయన కు అడ్లూరి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కిషన్‌రావుపేటకు చెందిన సత్యనారాయణరావు, కుమ్మరిపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల మల్లయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి, వెల్గటూర్ మాజీ సర్పంచ్ మేరుగు మురళి, ఎంపీటీసీ మంజుల, గుండాటి సం దీప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ పూదరి రమేష్, బందెల ఉదయ్, గిరిధర్, పోలోజు శ్రీనివాస్, నరేష్ గౌడ్, తిరుమలేష్, తిరుపతి పాల్గొన్నారు.

డీసీఆర్‌బీ ఎస్సై సస్పెండ్

జగిత్యాల టౌన్, మార్చి 24 : జిల్లాలోని డీసీఆర్‌బీలో ఎస్సైగా పని చేస్తున్న వెంకట్ రావును సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ వన్ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించే సమయంలో వెంకట్ రావు అదే పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే మహిళా కానిస్టేబుల్‌తో అసభ్యకరంగా ప్రవర్తించారనే నేపథ్యంలో డీసీఆర్‌బీకి ఎస్పీ బదిలీ చేశారు. క్రమ శిక్షణ చర్యలో భాగంగా ఎస్సై వెంకట్ రావును సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ వన్ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

అసంపూర్తిగా వంతెన నిర్మాణ పనులు

● ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఆదేశించినా పట్టించుకోని కాంట్రాక్టర్లు
● కన్నెత్తి చూడని అధికారులు
● తరచూ ప్రమాదాలతో ఆస్పత్రుల పాలవుతున్న ప్రజలు



గతుకులుగా మారిన వంతెన రోడ్డు

రాయికల్, మార్చి 24: గ్రామీణ, పట్టణ ప్రజలకు అనుసంధానంగా, ప్రకృతి వైపరీత్యాలతో వరదల తాకిడి నుంచి రాకపోకలు సజావుగా సాగేందుకు రాయికల్ పట్టణానికి ఇరువైపులా కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన వంతెనల పనులు అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించని చందంగా గత ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్సీలు సైతం పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సంబంధిత అధికారులు కూడా కన్నెత్తి చూడకపోవడంతో వంతెన రోడ్లు ప్రజలకు ప్రాణసంకటంగా మారాయి. రాయికల్ పట్టణానికి ఇరువైపులా రాయికల్ నుంచి రామాజీపేట, మైతాపూర్ నుంచి రాయికల్ మధ్య రహదారి వంతెనలకు గత ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు కేటాయించింది. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు హడావిడిగా పనులు ప్రారంభించారు. గత వర్షాకాలంలో సైతం అసంపూర్తి పనులు చేపట్టి ప్రజలకు అవస్థలు కల్పించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అసంపూర్తి పనులతో వంతెన రోడ్లు అలాగే నిలిచిపోయాయి.

గర్భిణులు, వాహన చోదకులకు అవస్థలు

నిత్యం రద్దీగా ఉండే రాయికల్ మండలంలోని అత్యధిక గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే ఈ వంతెన రోడ్లు గతుకులుగా మారి, గుంతలుగా తయారయ్యాయి. దీనిపై ద్విచక్ర వాహనాల మీద వెళ్లేందుకు గర్భిణులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాకుండా ఆటోలు, బస్సుల్లో ప్రయాణించడం కూడా నరకం కనిపిస్తుందని మహిళలు, ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్లపై ప్రయాణం చేయడం వల్ల వాహనాల మీద నుంచి జారి పడటం, గాయాల పాలవడం, ప్రజలకు నడుము నొప్పిలాంటి రోగాలు రావడంతో ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్నారు.



ప్రమాదకరంగా ఉన్న వంతెన

నాణ్యత లోపం.. అసంపూర్తి పనులు..

ప్రభుత్వాలు ప్రజల సౌకర్యార్థం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కాంట్రాక్టర్ల కక్కుర్తి, అధికారుల నిర్లక్ష్య ధోరణి ప్రజలకు శాపంగా మారింది. నెలలు గడుస్తున్నా వంతెన రోడ్ల మరమ్మతులు చేపట్టకపోవడం శోచనీయం. పాలకులే ఆదేశించినా కాంట్రాక్టర్లు పట్టించుకోకపోవడం, అధికారులు అలసత్వం వహిస్తున్నారు. వంతెనలపై సరైన నిర్మాణం చేపట్టకపోవడంతో స్టీల్ సలాకలు తేలడం, గతుకులుగా మారడంతో ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు స్పందించి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మానకొండూర్, మార్చి 24: వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి ఎలుబాక కార్తీక్ (26) అనే యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మల్లారెడ్డిపల్లికి చెందిన ఎలుబాక శ్రీనివాస్ అనే వ్యక్తికి ఇద్దరు కుమారులు శివప్రసాద్, కార్తీక్ ఉన్నారు. వీరు కరీంనగర్‌లోని వెల్డింగ్ షాపులో పని చేస్తున్నారు. రెండో కుమారుడు కార్తీక్ వారి బంధువుల అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని కుటుంబ సభ్యులకు తెలిపాడు. పెద్దకుమారుడు పెళ్లి అయిన తర్వాత చేస్తామని కుటుంబ సభ్యులు చెప్పారు. ఈ నేపథ్యంలో ఆ అమ్మాయికి తల్లిదండ్రులు వేరే పెళ్లి నిశ్చయించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన కార్తీక్ ఈ నెల 22న(శుక్రవారం) మానకొండూర్ మండలంలోని సదాశివపల్లి గ్రామంలోని మామిడితోటలో రాత్రి వేళ పురుగుల మందు తాగాడు. అనంతరం తన అన్నకు ఫోను ద్వారా తెలిపాడు. సంఘటనా స్థలానికి వెళ్లిన అన్న 108లో కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించాడు. పరిస్థితి విషమించడంతో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందినట్లు సీఐ తెలిపారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు తీవ్రగాయాలు

కోనరావుపేట, మార్చి 24: కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామానికి చెంది కాసారాపు స్నేహిత్ బీటెక్ చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన సిరిమల్ల మహేష్ ఇంటర్మీడియెట్ చదువుతున్నాడు. వీరిద్దరు మర్తనపేట నుంచి ధర్మారానికి వెళ్లి ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగివస్తున్న సమయంలో ధర్మారం దర్గా వద్ద బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన పడిపోయారు. తీవ్రగాయాలైన వీరిద్దరిని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదాన్ని పరిశీలిస్తే బైక్ అదుపు తప్పి పడ్డారా. లేదా ఏదైనా వాహనం తగిలిపడ్డారా అని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

సినిమా వార్తల కోసం
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

కన్నుల పండువగా నృసింహుడి తెప్పోత్సవం

- డోలోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు


బ్రహ్మపుష్కరిణి (కోనేరు)లో యోగ నారసింహుడి డోలోత్సవం

ధర్మపురి, మార్చి 24: ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి (యోగ) తెప్ప, డోలోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య మధ్యాహ్నం వేళలో ఉత్సవమూర్తులను సేవలపై ఆశీనులు చేశారు. అనంతరం ఆలయం నుంచి బ్రహ్మ పుష్కరిణి (కోనేరు) వరకు తీసుకువచ్చారు. స్వామి వారల సేవలను హంస రూపంలో గల నూతన వాహనం పైన ఉంచి బ్రహ్మ పుష్కరిణి నీటిలో ఐదుసార్లు ప్రదక్షిణాలు చేయించగా అర్చకులు తెప్పోత్సవం జరిపారు. అటు తరువాత స్వామివారల సేవలను బ్రహ్మ పుష్కరిణి మధ్య గల మండపంలోని ఊయలపై ఆశీనులు చేశారు. సాంప్రదాయ రీతిలో యజ్ఞాచార్యులు కందాలై పురుషోత్తమాచార్యులు నేతృత్వంలో స్వామి వారల డోలోత్సవం జరిపారు. భక్తులు ఉత్తర ద్వారం గుండా లోనికి ప్రవేశించి స్వామి వారలను దర్శనం చేసుకున్నారు. బ్రహ్మ పుష్కరిణి అందంగా విద్యుత్ దీపాలతో అలంకరించగా శోభిల్లింది. రాత్రి 10 గంటలవరకు ఉత్సవం కొనసాగింది. జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ ఉదయ్‌కుమార్, పలువురు ఎస్ఐలు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఉత్తర ద్వారం గుండా లోనికి ప్రవేశించి, స్వామి దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ పాల్గొన్నారు.

● పోటెత్తిన భక్త జనం

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలో ఆదివారం భక్తులు పోటెత్తారు. ఈ నెల 20 నుంచి జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీ నర సింహ స్వామి, అనుబంధ ఆలయాల్లో భక్తి పారవశ్యం ఉప్పొంగింది. భారీగా తరలి వచ్చి భక్తులు గోదావరి నదిలో స్నానాలు ఆచరించారు. అనంతరం భక్తులు స్వామి వారల చెంతకు చేరారు. భక్తుల నరసింహ నామస్మరణలు...మహిళల పూనకాలు, విధి విధాన పూజలతో ఆలయాలు కిట కిటలాడాయి. ఉగ్ర నారసింహుని ఆలయం వద్ద వల్లుబండ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారలకు ప్రీతి అయిన పట్టె నామాలు, కోరె మీసాలు సమర్పించారు. నృసింహుడికి మహిళలు కుంకుమ పూజలు జరిపారు. ఆలయం పక్షాన సుమారు 10 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, సిబ్బంది తగు సేవలు అందించారు. ఆర్యవైశ్య, నిత్యాన్న సత్రం సంఘం కోశాధికారులు రంగ శంకరయ్య, జక్కు దేవేందర్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, రైస్‌మిల్ యజమానులు ఇనుగంటి వేంకటేశ్వర్ రావు, గునిశెట్టి రవీందర్, శ్రీనివాస్, మురికి శ్రీనివాస్, అక్కెనపెల్లి రాజేందర్, సేవలు అందించారు. కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో 150 కిలోల పెరుగు, 5,000 మజ్జిగ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సత్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ ప్రారంభించారు. నిజామాబాద్ జిల్లా డొంకేశ్వరం గ్రామానికి చెందిన వేల్పూరి శ్రీయాన్ అనే రెండేళ్ల బాలుడు తప్పిపోగా పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా కుటుంబ సభ్యులకు అప్పగించాడు. ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ ఉదయ్‌కుమార్, పలు వురు ఎస్ఐలు బందోబస్తు నిర్వహించారు.

● నిత్య పూజలు..హోమాలు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయంలో ఆస్థాన వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య నిత్య పూజలు, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. యాగశాల వద్ద యజ్ఞాచార్యులు కందాలై పురుషోత్తమాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నేరెళ్ల విజయ్ స్థాపిత దేవతా, విశ్వక్‌సేన, గరుడ, నరసింహ హోమాలు, నిత్య హవనం, బలిహరణములు, సుదర్శన హోమాలు ప్రత్యేకంగా జరిపారు.

● రూ. 5,76,704 ఆదాయం

బ్రహ్మోత్సవాల సందర్భంగా నాలగో రోజు ఆలయానికి రూ. 5,76,704 ఆదాయం లభించింది. ఇందులో వివిధ రకాల పూజల టిక్కెట్లు విక్రయించగా రూ 2,05,313, ప్రసాదాలు విక్రయించగా రూ 2,94,000 లభించాయి. అలాగే అన్నదానం కోసం రూ 77,391 భక్తులు, దాతలు విరాళాలు సమర్పించినట్లు ఈవో తెలిపారు.

● బ్రహ్మోత్సవాల్లో నేడు..

బ్రహ్మోత్సల్లో భాగంగా ఈ నెల 25న సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు బ్రహ్మ పుష్కరిణి లో శ్రీ కొత్త లక్ష్మీ నరసింహ స్వామి తెప్పోత్సవం, డోలోత్సవం ఉంటుంది. శేషప్ప కళా వేదికపై ఉదయం శ్రీ సద్గురు త్యాగరాజ సంగీత ఆరాధనోత్సవాలు ప్రారంభం అవుతాయి. ఉద యం 9 గంటల నుంచి 10 వరకు నగర సంకీర్తన, పూజా కార్యక్రమా లు, కొరిడే రమాదేవిచే త్యాగరాజ జీవిత చరిత్ర ప్రసంగం ఉంటుంది. 11 నుంచి పంచరత్న గానాలు, రాత్రి వేళలో పంచరత్న గానాలు ఉంటాయి. స్థానిక కళాకారులు సంగనభట్ల నరేందర్, సుభాషిణి, కరీంనగర్‌కు చెందిన డాక్టర్ తిరుమలచే భక్తి సంగీత విభావరి, తత్వమసి చంద్రకాంత్ బృందంచే కథక్ నృత్య ప్రదర్శన ఉంటుందని ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు.


ధర్మపురి క్షేత్రంలో పోటెత్తిన భక్త జనం


మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు


క్యూలైన్‌లో స్వామి దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు

ప్రాణం తీసిన ఈత సరదా

- పుట్టినరోజు వేడుకలు వచ్చి అనంతలోకాలకు

మల్లాపూర్, మార్చి, 24 : జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలోని మిత్రుడి పుట్టిన రోజు వేడుకలకు వచ్చిన సాయమల్ల శివకుమార్ (20)అనే యువకుడు బావిలో మునిగి శనివారం మృతి చెందాడు. ఆదివారం ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..నిజామాబాద్ జిల్లా మాక్లూరు మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన శివకుమార్ మండలం లోని చిట్టాపూర్ గ్రామంలోని తన మిత్రుడి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన డానికి వచ్చాడు. మిత్రులతో కలసి గ్రామ శివారులోని చెరువు సమీపంలోని బావి వద్దకు వెళ్లారు. బావిలోకి ఒకరు తరువాత ఒకరు దుకారు. శివకుమా ర్‌కు ఈత రాకపోవడంతో బావిలో మునిగిపోయాడు. తోటి మిత్రులు ఎంత వెతికిన శివకుమార్ కనిపించకపోవడంతో గ్రామస్థులకు, పోలీసులకు సమచారం అందించారు. సంఘటన స్థలానికి వచ్చిన ఎస్సై కిరణ్‌కుమార్ గజ ఈతగాళ్లతో మృత దేహాన్ని వెలికి బయటకు తీయించారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని మెట్‌పల్లి ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అదిం చారు. మృతుడు సాయమల్ల శివకుమార్ తల్లి భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అనుమతి లేని పేలుడు పదార్థాల స్వాధీనం


పోలీసులు స్వాధీనం చేసుకుంటున్న పేలుడు పదార్థాలు

చందుర్తి, మార్చి 24: అనుమతులు లేకుండా నిలువ చేసిన జిలిటెన్ స్టిక్స్, కాంప్రెసర్ ట్రాక్టర్‌ను చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామ శివారులో పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం.. రామారావు పల్లి గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలో విచ్చలవిడిగా జిలిటెన్ స్టిక్స్, ట్రాక్టర్ సంచరిస్తున్నట్లు సమాచారం మేరకు డ్రిస్టిక్ బాంబ్ స్క్వాడ్‌తో సంఘటన స్థలానికి చేరుకొని తనిఖీలు చేపట్టి 24 డిటోనేటర్స్, 16 స్లారీ కంకులు, రెండు బైండింగ్ వైర్ల కట్టలు, ఒక డైనమా, ఒక ట్రాక్టర్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు, రామారావు పల్లెలో గ్రామానికి చెందిన కొమిరె మల్లయ్య తన కాంప్రెసర్ ట్రాక్టర్‌ను గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో పూడిక తీసేందుకు సిద్ధం కాగా ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అంగరంగ వైభవంగా నర్సింహస్వామి రథోత్సవం


కిషన్‌రావుపేట రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

వెల్గటూర్, మార్చి 24: మండలం లోని కిషన్‌రావుపేట శ్రీ నాగపల్లి లక్ష్మి నర్సింహస్వామి రథోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని అందంగా అలంకరించిన పీఠంపై రథంలో నిలిపి రథోత్సవం నిర్వహించారు. ఉదయం ప్రాబోధిక, విష్వక్సేన విధి, చతుఃస్థానార్చన, హోమం నిర్వహించారు. సాయంత్రం రథబలి, పుష్పయాగం, ఏకాంత సేవ, గ్రామబలి, రథోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారిని రోజుకో రీతిన పూజలు నిర్వహించి, చివరి రోజు రథోత్సవం జరిపారు. స్వామి వారి రథోత్సవం ముందు మహిళలు కోలాటం ఆకట్టుకుంది. భక్తులు రథోత్సవంతో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిపై బుకా గులాలు చల్లి మొక్కులు చెల్లించుకున్నారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు తరలి రావడంతో ఆలయాల ప్రాంతం కిక్కిరిసి పోయింది. స్వామి వారికి కొబ్బరి కాయలు కొట్టి చల్లంగా చూడమని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ఓదెలలో మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

ఓదెల, మార్చి 24: మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రానికి ఆదివారం మొక్కులను సమర్పించేందుకు భక్తులు అధికసంఖ్యలో


కోడే మొక్కు చెల్లించుకుంటున్న భక్తులు


ఆలయంలో పట్నాలు వేస్తున్న ఒగ్గు పూజారులు

తరలివచ్చారు. అదిలాబాద్, మంచిర్యాల, చిట్యాల, మండలాల నుంచి అధికంగా తరలివచ్చిన భక్తులు ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించి స్వామివారికి సమర్పించారు. అలాగే మల్లికార్జునస్వామికి బోనాలతో మొక్కులను సమర్పించిన అనంతరం, ఆలయంలో కోడేలతో ప్రదక్షిణ చేసి మొక్కులను సమర్పించారు. అనంతరం ఆలయంలో అర్చనలు నిర్వహించా రు. మరో 15 రోజుల్లో వచ్చే ఉగాది పర్వదినానికి ముందు భక్తులంతా భ్రమరాంబ మల్లికార్జున స్వామిని, మదన పోచమ్మ, బంగారు పోచమ్మలకు మొక్కులను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

ఘనంగా స్వామివారల డోలోత్సవం

వేములవాడ, మార్చి 24: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో స్వామివారల డోలోత్సవం ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. త్రిరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆదివారం రాత్రి శ్రీస్వామివారి కల్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన ఊయలలో శ్రీపార్వతీరాజరాజేశ్వర స్వామి, శ్రీలక్ష్మీఅనంతపద్మనాభస్వామివారల ఉత్సవ విగ్రహాలను ఉంచి డోలోత్సవం నిర్వహించారు. అంతకుముందు ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు, వేద పండితులు శ్రీపార్వతీరాజరాజేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


డోలోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

ఫంక్షన్‌హాళ్లలో చోరీలకు పాల్పడిన నిందితుల అరెస్ట్

కరీంనగర్ క్రైం, మార్చి 24: ఫంక్షన్‌హాళ్లలో చోరీలకు పాల్పడిన నిందితులను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. కరీంనగర్ ఖాన్‌పురాకు చెందిన మహమ్మద్ రహీం బొమ్మకల్ ఫ్లైఓవర్ సమీపంలోని ఓ జిమ్ సెంటర్ ట్రైనర్‌గా పని చేస్తున్నాడు. ఆ సెంటర్‌కు ఈత నేర్చుకునేందుకు వెళ్లిన 12 ఏళ్ల బాలుడితో పరిచయం ఏర్పడగా ఇద్దరూ సులువుగా సంపాదించాలని ఉద్దేశంతో ఫంక్షన్‌హాల్స్‌లో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఫంక్షన్స్ జరిగే ఫంక్షన్ హాళ్ల సమాచారాన్ని రహీం తన స్నేహితుడైన ఆటో డ్రైవర్ మైసన్ బిన్ హదితో తెలుసుకునేవాడు. ఆ ఫంక్షన్‌హాల్స్‌కు రహీం, బాలుడిని తన బైక్‌పై తీసుకువెళ్లేవాడు. రహీం బైక్‌పై బయటే ఉండగా, బాలుడు ఫంక్షన్‌హాల్స్ లోపలికి వెళ్లి శుభకార్యాలకు వచ్చిన అతిథుల హ్యాండ్ బ్యాగ్స్ నుంచి బంగారు ఆభరణాలు, నగదు దోచుకుని బైక్‌పై పారిపో యేవారు. కరీంనగర్, బొమ్మకల్, అలుగునూర్, హుజురాబాద్‌లోని పలు ఫంక్షన్ హాళ్లలో దొంగతనాలకు పాల్పడి బంగారు ఆభరణాలు, ల్యాప్‌టాప్, డబ్బులు చోరీ చేశారు. ఆభరణాల్లో కొన్నింటిని విక్రయించేందుకు శనివారం వరంగల్‌కు బాలుడు, మైసన్ బిన్ హాదిలు కలిసి బైక్‌పై వెళ్తుండగా ఎల్‌ఎండీ ఎస్ఐ బి.చేరాలు అరెస్టు చేశారు. వారి నుంచి నాలుగు గ్రాముల బంగారు ఉంగరాలు, రెండు సెల్‌ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, బైక్‌ను స్వాధీన చేసుకున్నారు. నిందితులు ఇద్దరిని రిమాండ్ చేశారు. ముఖ్య నేరస్తుడైన మహమ్మద్ రహీమ్‌ను పట్టుకునేందుకు టాస్క్‌ఫోర్స్ సీఐ రవీందర్, ఎస్‌బీఐ సృజన్‌రెడ్డి, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి, ఎల్‌ఎండీ ఎస్సై చేరాలు ఆధ్వర్యంలో 4 బృందాలను ఏర్పాటు చేశారు. దొంగిలించిన బంగారు సొత్తుతో పారిపోదామని మహమ్మద్ రహీం కరీంనగర్ బస్టాండ్‌కు వెళ్తుండగా ఆదివారం జడ్పీ కార్యాలయం ఎదుట పోలీసులు అరెస్టు చేశారు. 150 గ్రాముల బంగారు ఆభరణాలను, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ముగ్గురు నింది తులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎల్‌ఎండీ ఎస్సై బి చేరాలు, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి, హెడ్ కానిస్టేబుల్ ఆంజ నే యులు, కానిస్టేబుల్ శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని సీపీ అభినందించారు.


నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్సై చేరాలు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

అంతర్గాం, మార్చి 24: రామగుండం-పెద్దపేట రైల్వేస్టేషన్ల మధ్య డౌన్‌లైన్ పట్టాలపై ఆదివారం గుర్తుతెలియని రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి(38) మృతి చెందినట్టు జీఆర్‌పీ ఔట్‌పోస్టు ఇన్‌చార్జి జీ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, నలుపురంగు ప్యాంటు, ఎరుపు రంగు టీ షర్టు ధరించాడని, ఇతర వివరాలు ఏమి తెలియరాలేదని తెలిపారు. ముఖంపై, తలపై తీవ్రగాయాలు ఉండడంతో రైలు ఢీకొని, లేక రైలు నుంచి ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నట్టు తెలిపారు. మృతదేహాన్ని గోదావరిఖని ఆసుపత్రిలో భద్రపరిచినట్టు, సంబంధీకులు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తిరుపతి తెలిపారు.

బాలుడు కిడ్నాప్‌నకు యత్నం

- కేసు నమోదు చేసిన పోలీసులు

మానకొండూర్, మార్చి 24: మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన బొల్ల బత్తుల కార్తికేయ (11) అనే బాలుడిని ఈ నెల 22న కిడ్నాప్‌కు యత్నించిన వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన రమేశ్ అనే వ్యక్తి చిన్న కుమారుడు కార్తికేయ గ్రామంలో నడుచుకుంటూ వెళుతున్నాడు. ఈ సమయంలో బైక్ పై ఇద్దరు వ్యక్తులు వచ్చి చాక్లెట్ ఇస్తానని చెప్పి క్నిడ్నాప్‌నకు యత్నించారు. బాలుడు భయంతో పరిగెత్తి ఇంటికి చేరుకున్నాడు. ఆదివారం బాలుడి తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

కోరుట్లలో చిన్నారుల కిడ్నాప్ కలకలం

- ఫైనాన్స్ రికవరీకి వచ్చిన వ్యక్తులుగా గుర్తించిన పోలీసులు


కాలనీలో గుమిగూడిన స్థానికులు

కోరుట్ల, మార్చి 24 : పట్టణంలోని సాయిరాం పుర కాలనీలో వేకవజామున చిన్నారుల కిడ్నాప్ ఉదంతం కలకం రేపింది. కాలనీలో వేకవజామున ఇంటి బయట ఆటలు ఆడుకుంటున్న చిన్నారులను ద్విచక్ర వాహనపై ఎక్కించుకుని పాఠశాల అడ్రస్ చూపాలని సదరు వ్యక్తులు కోరగా అడ్రస్ చూపడానికి చిన్నారులు ద్విచక్ర వాహనం ఎక్కారు. పక్కనే ఉన్న వారు పిల్లలను ఎక్కడకు తీసుకెళ్తున్నారని ప్రశ్నించడంతో సదరు వ్యక్తులు పిల్లలను దించి వెళ్లిపోయారు. అనుమానం వచ్చిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన కోరుట్ల ఎస్ఐ కిరణ్ కుమార్ తమ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. ద్విచక్ర వాహనంపై ఎక్కిన బోమ్మెన విశ్వేష్ (8), బోమ్మెన విజ్ఞేష్ (9)లను జరిగిన విషయంపై పోలీసులు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ ప్రాంతంలో ఓ ఇంట్లో అద్దెకుంటున్న సిద్దు అనే వ్యక్తి గురించి ఇద్దరు వ్యక్తులు నంబర్‌లేని ద్విచక్ర వాహనంపై వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. సదరు ఇంటి యజమాని వారు ఎందుకు వచ్చినట్లు ఆరా తీయగా ఇంటిలో కిరాయికి ఉంటున్న వ్యక్తి బ్యాంకులో రుణం తీసుకుని బాకీ ఉన్నట్లు వచ్చిన వ్యక్తులు వివరించినట్లు తెలిసింది. ప్రైవేట్ బ్యాంకులో రికవరీ చేసే బ్యాంక్ సిబ్బందిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. కాలనీకి వచ్చిన వ్యక్తులు వేకవజామున నంబర్ లేని వాహనంతో పాటు నైట్ ప్యాంట్ ధరించి రావడంతో కాలనీ వాసులు అనుమానించారని ఎస్ఐ తెలిపారు. విషయం పూర్తిగా తెలియకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో కాలనీ వాసులు అసహనం ప్రదర్శించారు.

ద్విచక్ర వాహనం దహనం

తంగళ్లపల్లి, మార్చి 24: తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామ శివారులో శనివారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనంతో తనకు నష్టం వాటిళ్లుతోందని కోపోద్రిక్తుడైన ఓ యువకుడు బైక్‌ను దహనం చేశాడు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. సిద్దిపేట జిల్లా చేర్యాలకు చెందిన హరి ద్విచక్ర వాహనంపై వేములవాడకు బయలుదేరాడు. ఈ క్రమంలో సిద్దిపేట శివారులో ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైంది. స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అదే వాహనంపై వేములవాడకు వెళ్తున్న క్రమంలో సహనం కోల్పోయి నేరెళ్ల శివారుకు చేరుకోగానే రోడ్డు పక్కన ద్విచక్ర వాహనాన్ని నిలిపి తగులబెట్టాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి

-ఎస్‌యూ వీసీ సంకశాల మల్లేష్


మాట్లాడుతున్న ఎస్‌యూ వీసీ సంకశాల మల్లేష్

గణేశ్‌నగర్, మార్చి 24: విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలని శాతవాహన ఉప కులపతి ఆచార్య సంకసాల మల్లేష్ అన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయంలోని యూని వర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాలలో ఏడు రోజుల రీసెర్చ్ మెథడాలజీ కోర్స్ సెమినార్స్ ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఇలాంటి రీసెర్చ్ మెథడాలజీ కోర్సులు రీసెర్చ్ స్కాలర్లకి చాలా ఉపయోగపడతాయన్నారు. ఆచార్య చన్న బసవయ్య మాట్లాడుతూ సమాజంలో ఉన్న సమస్యలకు రీసెర్చ్ ద్వారా సమాధా నాలు వెతికే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమ డైరెక్టర్ డా.ఎస్‌వి.శ్రీరంగప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి కోర్సు నిర్వహించ డానికి తనను ప్రోత్సహించిన శాతవాహన అధికారు లను, కోర్సులో చేరి విజయవంతం చేసినటువంటి రీసర్చ్‌స్కాలర్స్‌ను అభినందించారు. కార్యక్రమంలో కోర్సు కో డైరెక్టర్ డాక్టర్ ఈ మనోహర్, బిజినెస్ మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ డాక్టర్ ఎం.మనోజ్‌కుమార్, కృష్ణకుమార్, డాక్టర్ కే తిరుపతి, అజీజ్, విజయ్ సావిత్రి, ఇతర అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కు సన్మానం


మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న నాయకులు

రామడుగు, మార్చి 24: రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరేళ్ల శారదకు ఆదివారం ఘన సన్మానం చేశారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా నియమితులై మొదటి సారిగా మండలంలోని తన స్వగ్రామమైన వెదిర గ్రామానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని వేంకటేశ్వర, మార్కండేయ, రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోల రమేశ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుడ్ల భవాని, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలి

సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు రాజేష్



విజేత జట్టుకు బహుమతులు అందజేస్తున్న దారిశెట్టి రాజేష్

కోరుట్ల రూరల్, మార్చి 24 : గ్రామీణ క్రీడలలో రాణించి జాతీయ స్థాయికి ఎదుగాలని సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ అన్నారు. ఆదివారం మండలంలోని మాదాపూర్ గ్రామంలో మాదాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమాన్ని సింగిల్ విండో ఛైర్మెన్ ఆదిరెడ్డిలతో కలిసి విజేత జట్టుకు మహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10,016, రెండవ స్థానంలో నిలిచిన రూ. 5,016, మూడవ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 3016, నాలుగవ స్థానంలో నిలిచిన రూ.2016 నగదును నిర్వాహకులు అందించారు. టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

గీత కార్మిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

మెట్‌పల్లి రూరల్, మార్చి, 24 : ప్రమాదంలో మృతి చెందిన గీత కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్ కోరారు. ఆదివారం మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన చిలివేని రాజమల్లయ్య ఇటీవల తాటి చెట్టుపై నుంచి కింద పడి మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగించే గౌడ కులస్థులు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణగౌడ్, మండలాధ్యక్షుడు జుగుల మారుతిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్యామ్‌గౌడ్ పాల్గొన్నారు.

చెరువును కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మల్లాపూర్, మార్చి, 24 : మండలంలోని వేంపల్లి వెంకట్రావుపేట గ్రామ శివారులోని చెరువును అక్రమంగా కబ్జాకు పాల్పడుతున్న వారిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని మత్స్య శాక సహకార సంఘం మండలాధ్యక్షుడు రొడ్డ రాజు డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామంలోని చెరువును కబ్జా చేయడానికి మొరం పోయడంతో వెంటనే ఫోన్‌లో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబ్జా చేయడానికి చెరువులో మొరం పోసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో ఉన్న చెరువును అక్రమంగా కబ్జా చేసుకుంటే నీటి సమస్యలు ఏర్పడి ప్రజలకు ఇబ్బందులకు గురై ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సికం భూముల్లో నీరు లేని సమయంలో పంటలు పండించుకోవాలి, కానీ చెరువును మట్టితో నింపి భవనాలు కట్టడం దౌర్జన్యమని దుయ్యబట్టారు. వెంటనే రెవెన్యూ అధికారుల స్పందించి అక్రమంగా కబ్జాకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఘనంగా కామదహనం



కోరుట్లలో కామదహనంలో పాల్గొన్న కాలనీవాసులు

కోరుట్ల, మార్చి 24 : పట్టణంలోని ఆయా ప్రాంతాలలో ఆదివారం కామదాన మహోత్సవాలు పట్టణ, మండల వాసులు ఘనంగా నిర్వహించారు. కాలనీలలో ప్రదాన కూడలీలలో సేకరించిన కట్టెలతో పాత వస్త్రాలు, సామగ్రిని వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా కామ దహన అనంతరం కోలాటలు వేసి యువతీ, యువకులు నృత్యాలు చేశారు. ఆయా కార్యక్రమాలలో పట్టణవాసులతో పాటు మండల వాసులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఎదగాలి



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

మెట్‌పల్లి రూరల్, మార్చి, 24 : విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు ఆశయాలకు అనుగుణంగా ఎదగాలని బీజేపీ మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ రాపెల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని జగ్గసాగర్ గ్రామంలోని మాతృ శ్రీ విద్య మందిరం పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు రామాయణం నాటికతో పాటు పలు నాటకలు, నృత్యాలు, ఆట, పాటలతో ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి పేరు ప్రతిష్టలను సాధించాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరు విద్యను అభ్యసం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోగ గంగాధర్, పుల్ల జగన్‌గౌడ్, బద్దం రాజష్, పిడుగు తిరుపతిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సిరికొండలో బైక్‌ను ఢీకొట్టిన కారు

● ఒకరికి తీవ్ర గాయాలు

కథలాపూర్, మార్చి 24 : మండలంలోని సిరికొండ పెద్దమ్మ ఆలయ శివారులో బైక్‌ను కారు ఢీకొట్టిన ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై నవీన్ తెలిపిన వివరాల ప్రకారం పెర్కిట్‌కు చెందిన ఓ కుటుంబం వేములవాడ దర్శనం చేసుకుని ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో కోరుట్ల నుంచి రుద్రంగి బైక్‌పై వెళ్తున్న దేవయ్య అనే వ్యక్తిని కారు వేగంగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై నుంచి కింద పడ్డ దేవయ్యకు కాలు విరిగి తీవ్ర గాయాలయినట్టు చెప్పారు. క్షతగాత్రున్ని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపించినట్టు చెప్పారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చెప్పారు.

ఘనంగా ముందస్తు హోలీ సంబరాలు



హోలీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

జగిత్యాల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ముందస్తు హోలీ సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వివేకానంద మినీ స్టేడియంలో మహిళా వాకింగ్ గ్రూప్ సభ్యులు హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై మరొకరు రంగులు చల్లుకున్నారు. అనంతరం హోలీ పండుగ విశిష్టతపై మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ లక్ష్మి వివరించారు. పిప్పరి అనిత, అపర్ణ, జమున, మంజుల, లావణ్య, రాధిక, రమ ఉన్నారు.

సర్కారు బడుల్లో 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు'

- స్వయం సహాయక సంఘాలకు సర్కారు బడుల నిర్వహణ
- బాధ్యతలు అప్పగిస్తూ జీవో జారీ చేసిన ప్రభుత్వం
- కమిటీల ఏర్పాటుకు మార్గదర్శకాలు జారీ

వెల్గటూర్, మార్చి 24: ప్రభుత్వ స్థానిక సంస్థల బడుల బలోపేతానికి స్వయం సహాయక సంఘాలకు(ఎస్‌హెచ్‌జీ) నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని రాష్ట్రం ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో గతంలో లేని విధంగా గ్రామాలు, పట్టణాల లోని మహిళ సంఘాల వారికి బాధ్యతలు అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కమిటీల ఏర్పాటుకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో విలేజ్ ఆర్గనైజేషన్స్(వీవో), పట్టణ ప్రాంతాలలో ఏరియా లేవల్ ఫెడరేషన్స్ (ఏఎల్ఎఫ్)లకు బడుల నిర్వహణ బాధ్యతలు అప్పగించనున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుకు పాఠశాల విద్యాశాఖ మార్గదర్శ కాల ను జారీ చేసింది. గ్రామ స్థాయిలో వీవో అధ్యక్షులు పట్టణ స్థాయిలో ఏఎల్ఎఫ్ అధ్యక్షులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అధ్యక్షులుగా వ్యవహరించనున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో వివిధ గ్రామాలలో పాఠశాల ప్రాంతంలో గల వీవో, ఏఎల్ఎఫ్ అధ్యక్షుల జాబితాను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చేరవేశారు. పాఠశాలల్లో అత్యవసర పనులు చేపట్టడానికి 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' పేరున ఏదైనా జాతీయ బ్యాంక్‌లో ఖాతా తీసుకొని జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి అందజేయాలని జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి మండల విద్యాధికారులకు, ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు.



వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

అమ్మ ఆదర్శ పాఠశాల ఎంపిక ప్రక్రియ

● గ్రామంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ గ్రామ సంస్థలు, ఏరియా స్థాయి సమాఖ్యలు ఉన్నట్లయితే పాఠశాల ప్రాంత గ్రామ సంస్థ, ఏరియా స్థాయి సమాఖ్య అధ్యక్షులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి చైర్ పర్సన్‌గా ఉంటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు.

● గ్రామంలో ఒకటి కంటే ఎక్కువ సమాఖ్యలు ఉంటే పాఠశాల సమీపంలో ఉండే సమాఖ్య అధ్యక్షులు మొదటి సంవత్సరం కమిటీకి చైర్ పర్సన్‌గా ఉంటారు. ఆ తరువాత రొటేషన్ పద్ధతిలో సంవత్సరానికి ఒకరు చొప్పున చైర్ పర్సన్‌గా వ్యవహరిస్తారు.

● కమిటీలో మెంబర్ కావడానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా స్వయం సహాయక సంఘం(ఎస్‌హెచ్‌జీ) సభ్యులుగా ఉండాలి.

● ఒకటి నుండి పదవ తరగతి వరకు ప్రతీ తరగతి నుండి ముగ్గురు చొప్పున అందులో ఒకరు ఎస్సీ/ఎస్టీకి చెందిన వారిని కమిటీ సభ్యులుగా నామినేట్ చేయబడతారు.

● కమిటీ సభ్యుల పదవీ కాలం 2 సంవత్సరాలు. ఒక వేళ కమిటీ సభ్యుల పిల్లలు పాఠశాల నుంచి వెళ్లిపోతే వారి స్థానంలో ప్రవేశ తరగతి నుంచి కొత్త సభ్యులను కమిటీలో చేర్చుతారు.

● పాఠశాల అభివృద్ధి కోసం నిధుల మంజూరుకు 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' పేరున ఏదైనా జాతీయ బ్యాంక్‌లో ఖాతా తీసుకోవాలి. ఖాతా నిర్వహణకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కమిటీ చైర్ పర్సన్ ఉమ్మడి సంతకం చేయాల్సి ఉంటుంది.

● పనుల మంజూరుకు, ఆర్థిక లావా దేవీలకు కమిటీ తీర్మానం తప్పనిసరి. తీర్మానాలకు కనీసం 50 శాతం కమిటీ సభ్యులు హాజరు తప్పనిసరి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రికార్డుల నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ బాధ్యతలు

● బడి వయసు పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించడం, బడిలో చేరిన పిల్లలు సక్రమంగా బడికి హాజరు అయ్యేలా చూడడం.

● వికలాంగులు, 6-14 వయసు పిల్లల జాబితా, వలస కుటుంబాల పిల్లల జాబితా నిర్వహించడం, వయసుకు తగిన తరగతిలో పిల్లలను చేర్పించేలా చర్యలు చేపట్టడం.

● బోధన, బోధనేతర సిబ్బంది లభ్యత, హాజరును పర్యవేక్షించడం.

● మద్యాహ్న భోజనం అమలు తీరును పర్యవేక్షించడం.

● విద్యుత్ బిల్లులు తగ్గించడానికి సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు చేయడం, నిర్వహణ బాధ్యతలు చేపట్టడం.

● వాటర్ ప్లాంట్లు ఏర్పాటు నిర్వహణతో సహా ప్రాథమిక మౌళిక వసతులు, బాలికల మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం.

● మేజర్, మైనర్ మరమ్మతు పనులు చేపట్టడం. ప్రస్తుతం పని చేయని టాయిలెట్ల పునరుద్ధరణ, తరగతి గదుల్లో విద్యుత్ సౌకర్యం కల్పించడం, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూడడం, పాఠశాల మొత్తం నిర్వహణ బాధ్యతలు నిర్వహించడం.

● ప్రతీ సంవత్సరం పాఠశాలల పునః ప్రారంభానికి ముందు మహిళ సంఘాల ద్వారా విద్యార్థుల యూనిఫాంలు సక్రమంగా కుట్టించి, సకాలంలో అందించేలా చూడడం.

● సంబంధిత పనుల మంజూరుకు జిల్లా విద్యాధికారి ద్వారా జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపడం.

● ప్రభుత్వం పాఠశాలకు అప్పగించిన ఇతర పనులు చేపట్టడం.

ఘనంగా అష్టలక్ష్మి బ్రహ్మోత్సవం

కోరుట్ల, మార్చి 24 : పట్టణంలోని అష్టలక్ష్మి దేవాలయంలో పంచాహ్నిక బ్రహ్మోత్సవాలను నిర్వహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం దేవాలయంలో మూర్తి మంత్ర హవనం కార్యక్రమాన్ని వేదపండితులు శ్రీరామాచార్యుల మంత్రోచ్ఛారణ మద్య సాగింది. దేవాలయంలో అర్చన అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అలయంలో అర్చన, అభిషేక కార్యక్రమాలతో ప్రత్యేక పూజలను జరిపారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వహకులు బుర్గ రామస్వామి గౌడ్ ఆద్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితుతు ఇందూరి మదుసూదనా చారి, శ్రీనివాస చార్యులు, శివకుమారా చార్యులు, మాదవా చార్యులు, శ్రీకాంతా చార్యులు కమిటి సభ్యులు చౌటకూరి అంజయ్య గౌడ్, ముత్యాల గంగాధర్, వెంకటేశ్వర రావు, కోటగిరి మహేష్, గంగాధర్, పురుషోత్తం, చిలుక గంగాధర్, రంగు రమేష్, శ్రీనివాస్, సతీష్; చంద్యు భక్తులు పాల్గొన్నారు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

క్రికెట్ టోర్నీ విజేత బొమ్మెన

కథలాపూర్, మార్చి 24 : మండలంలోని దుంపెటలో గత వారం రోజులుగా చెప్యాల అశోక్, తోట మహేశ్ స్మారకార్థం నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా బొమ్మెన నిలిచింది. ఈ టోర్నీలో వివిధ గ్రామాల నుంచి సుమారు 10 జట్లు పాల్గొనగా ఆదివారం ఫైనల్లో దుంపెట, బొమ్మెన టీంలు తలపడ్డాయి. విన్నర్‌కు రు. 10 వేలు, రన్నర్‌కు రు. 5 వేల చొప్పున ఎస్సై నవీన్ బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్యాల రమేశ్, హరీశ్, నవదీప్, వంశీ తదితరులు ఉన్నారు.

ప్రారంభమైన మల్లికార్జున స్వామి పట్నాలు

రాయికల్, మార్చి 24: మండలంలోని కట్కాపూర్ గ్రామంలోని వెన్నముద్దల గండిలో శ్రీ గొల్ల కేతమ్మ-మల్లిఖార్జున స్వామి పట్నాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మల్లిఖార్జున స్వామి లగ్నం, పట్నం కార్యక్రమాలు నిర్వహించారు. బోనాలతో ఊరేగింపు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కట్కాపూర్, రంగసాగర్, కండ్లపెల్లి, మంగేళ యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

రాయికల్, మార్చి 24: మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎనుగంటి లక్మణ్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబసభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదివారం పరామర్శించారు. లక్మణ్ పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు గోపి, గం గాధర్, తిరుపతిగౌడ్, చాంద్, ఆదిరెడ్డి, శ్రీనివాస్, భూషణం, కృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

రాయికల్, మార్చి 24: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ సర్పంచ్ సామల్ల లావణ్యవేణు అన్నారు. మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని ప్రధాన కూడలిలో 1994-95 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఎండల తీవ్రత వల్ల రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో గ్రామ ప్రజలకు, ప్రయాణికులకు దాహార్తి తీర్చడానికి తమవంతు సహాయం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగారెడ్డి, నాయకులు సురకంటి రాజరెడ్డి, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, గ్రామ సేవా సమితి అధ్యక్షుడు కంటె విష్ణు, నేతల సోమయ్య, నాగిరెడ్డి పాల్గొన్నారు.

బెల్ట్ షాపులో పోలీసుల తనిఖీలు

ఎల్లారెడ్డిపేట, మార్చి 24: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎల్లారెడ్డిపేట పోలీసులు అప్రమత్తమయ్యారు. మండలంలోని అగ్రహారం గ్రామంలోని ఓ కిరాణా దుకాణంలో కొనసాగుతున్న బెల్ట్ షాప్‌లో ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. అమ్మకానికి సిద్ధంగా ఉన్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఘనంగా వేంకటేశ్వర, లక్ష్మీనరసింహస్వామి జాతర



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కథలాపూర్, మార్చి 24 : మండలంలోని తక్కళ్లపల్లి, గంభీర్‌పూర్ గ్రామాల్లో జాతరోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. తక్కళ్లపల్లిలో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ఉదయం నుంచి స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. స్వామిని పురవీధుల వెంట ఊరేగించారు. అదేవిధంగా గంభీర్‌పూర్‌లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజల్లో పాల్గొనగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్థానిక నాయకులు స్వామివారి చిత్రపటం అందించి శాలువాతో సత్కరించారు. కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి జాతరలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, మార్చి 24 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మోతె రహదారిలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఆదివారం జగిత్యాల పట్టణ, అర్బన్, రూరల్ మండల బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ నుంచి నిజామాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారం రూరల్ మండలం పొలాసలో మంగళవారం ఉన్నందున విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం : ఎమ్మెల్సీ

జగిత్యాల, మార్చి 24(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను భారీ మె జార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని 27వ వార్డుకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ జిలానీతో పాటు 30 మంది యువకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా జీవన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు, ఇచ్చిన హామీలు తర్చుతున్నందుకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఎంపీ ఎన్నికల్లోనూ బీఆర్‌ఎస్, బీజేపీలకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తుండటంతో ప్రతిపక్ష పార్టీలకు మింగుడు పడటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ జ్యోతి, మైనార్టీ అధ్యక్షుడు సిరాజోద్దీన్ మన్సూ ర్, నాయకులు నేహాల్, మున్నా, జుల్ఫేకర్ ఉన్నారు.

బీసీ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

మెట్‌పల్లి రూరల్, మార్చి, 24 : జాతీయ బీసీ సంక్షేమ సంఘం మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడుగా మండలంలోని కొండ్రికర్ల గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాస్‌ను నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్ తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మండబేరి నరేష్ ఆదేశాల మేరకు ఆదివారం నియమాక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బీసీల ఐక్యతను చాటాలన్నారు. స్వాతంత్రం వచ్చిన 75 ఏళ్ల తర్వాత కూడా రాజ్యాంగ బద్ధంగా బీసీలు జనాభా పద్ధతిన రావాల్సిన హక్కులను సాధించుకోలేకపోతున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై పాలకులను యాచించకుండా రాజకీయాలను శాసించే విధంగా బీసీలు తయారు కావాలనదే తన లక్ష్యమన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలకు రాజకీయాల్లో తగిన ప్రాధ్యనతను ఇచ్చిన వారికి ఎన్నికల్లో మద్ధతు ఉంటుందన్నారు. తన నియమాకానికి సహకరించిన బీసీ నాయకులకు ఆకుల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో బీసీల ఐక్యత కోసం నాయకుల సహకారంతో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బొమ్మల శంకర్, మామిడాల శిరీష్‌కుమార్, ఆవుల శ్రీకాంత్, మాచర్ల సదానందం, జిందం ప్రతాప్, బాలే అజయ్, సురేష్, మంచాల శివ, బాస నర్సింగరావు, మహిళ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు

వినోద్‌కుమార్ కారు తనిఖీ

కథలాపూర్, మార్చి 24 : మండలంలోని కలికోట చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం రాత్రి పోలీసులు కరీంనగర్ మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ కారును తనిఖీ చేశారు. గంభీర్‌పూర్, తక్కళ్ళపల్లి గ్రామాల్లో జరిగిన జాతరలకు హాజరై కరీంనగర్ వెళ్తున్న క్రమంలో ఎస్సై నవీన్ ఆధ్వ ర్యంలోని సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల నియమావళిలో భాగంగా చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు.

డాక్టరేట్ అందుకున్న పేట భాస్కర్

కోరుట్ల, మార్చి 24 : అసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ నుంచి సామాజిక ఉద్యమనేత ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పేట భాస్కర్ డాక్టరేట్ అవార్డును అందుకున్నాడు. ఆధివారం హైదరాబాదు ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సిటి కల్చరల్ అడిటోరియంలో జరిగిన ప్రదానోత్సవ కార్యక్రమంలో యునివర్సిటీ కో- అర్డినేటర్, నూర్తి సర్వీసెస్ సోసైటీ ఇండియా ఎన్జీవో చైర్మెన్ డాక్టర్ అకుల రమేష్, తెలంగాణ పంచాయితీ రాజు మాజీ డైరెక్టర్ డాక్టర్ కే యాదయ్య గౌడ్, డాక్టర్ ప్రతిమ రాజు చేతుల మీదిగా భాస్కర్ డాక్టరేట్‌ను అందుకున్నాడు. ఈ సందర్బంగా డాక్టర్‌రేట్‌కు ఎంపికయిన పేట భాస్కర్‌ను పలువురు అభినందించారు.

ఆర్యవైశ్య సంఘం మండల శాఖ అధ్యక్షుడిగా రాజశేఖర్

గొల్లపల్లి, మార్చి 24 : ఆర్యవైశ్యా సంఘం గొల్లపల్లి మండల శాఖ అధ్యక్షుడుగా మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కాసం రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక ఆర్యవైశ్యా సంఘం భవనంలో ఆర్యవైశ్యులు సమావేశమై సంఘం మండల, పట్టణ శాఖల నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. గొల్లపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడుగా అనంతుల భూమయ్య ఎన్నికవగా, వాసవి మాత ఆలయ కమీటీ అధ్యక్షుడుగా బొల్లం రమేష్ ఎన్నికయ్యారు. సంఘం పదవి కాలం రెండు సంవత్సరాలని, ఆలయ కమీటీ పదవి కాలం ఒక సంవత్సరమని అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్బంగా తమ పై నమ్మకం ఉంచి ఎన్నుకున్న సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం బలోపేతానికి, సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

హనుమాన్ భక్తుల గిరిప్రదిక్షణ

మల్యాల, మార్చి 24: కొండగట్టు ఆంజనేయస్వామి గుట్ట చుట్టూ చిలుకూరి బాలాజీ ఆలయంలోని శివాలయం ప్రధానర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో గత ఏడాదిగా నిర్వహిస్తున్న గిరిప్ర దిక్షణ 12వ సారి ఆదివారం నిర్వహించారు. ప్రతి పౌర్ణమి రోజున నిర్వహించే ఈ కార్యక్రమంను ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఇందులో వందలాది భక్తులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 100 మంది సాధువులు తదితరులు పాల్గొన్నారు. కాగ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మద్దుట్లలో భక్తులతో కలిసి గిరిప్రదిక్షణలో పాలుపంచుకున్నారు. గిరిప్రదిక్షణ సందర్భంగా హనుమాన్ భక్తుల రామనామం హోరెత్తింది.

నర్సింహస్వామిని దర్శించుకున్న ఎంపీ

కొడిమ్యాల, మార్చి 24 : మండలంలోని నల్లగొండ గ్రామంలోని ఎత్తైన గుట్టపై ఉన్న శ్రీలక్ష్మీనర్సింహస్వామిని ఆదివారం కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజ్‌కుమార్ దర్శించుకున్నారు. ఎగువ, దిగువ ఆలయాల్లో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు.

మద్యం పట్టివేత

మల్యాల, మార్చి 24: మండలంలోని కొండగట్టు వద్ద బెల్టషాప్‌లో పోలీసులు మద్యం పట్టుకున్నారు. ఎస్సై కుమారస్వామి ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బెల్టషాప్ నిర్వహిస్తున్న ఎం.డీ తాజుద్దీన్ వద్ద రూ.3275 విలువైన మద్యం పట్టుకొని సీజ్ చేశారు. సీజ్ చేసిన మద్యంను పోలీస్‌స్టేషన్‌కు తరలించి సుమోటో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కొడిమ్యాల: మండలంలోని పూడూర్ అనుబంద గ్రామమైన ఆరపల్లిలో శనివారం రాత్రి ఒక వ్యక్తి 5700 రూపాయల విలువైన లిక్కరును తరలిస్తుండగా ఎస్.బీ ఏ. ఎస్సై ఆనందం పట్టుకున్నారు. మండల కేంద్రంలో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కొడిమ్యాల పోలీసులకు అప్పగించినట్లు ఎస్సై ఎస్. సందీప్ ఆదివారం తెలిపారు. లిక్కర్ తరలిస్తున్న వ్యక్తి, ఇసుకను తరలిస్తున్న వక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బియ్యం అందజేత

ఎల్లారెడ్డిపేట, మార్చి 24: మండల కేంద్రంలోని కేసీఆర్ ఆత్మగౌరవ సముదాయంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మంద నారాయణ కుటుంబానికి గొల్లపల్లికి చెందిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల మురళీమోహన్‌గౌడ్ ఆదివారం 50 కిలోల బియ్యం అందజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. నాయకులు సల్మాన్, సతీష్ తదితరులు ఉన్నారు.